

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 23 ఏప్రిల్ 2025


# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక త్వరిత గతిన పూర్తి చేయాలి ....

: రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



◆ ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

◆ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి.

◆ భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

◆ ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు

◆ ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి

మిగతా 7లో

# ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ..సంగారెడ్డికి పైచేయి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన మూడు జిల్లాలవారిగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేటలు తలపడిన పోటీలో సంగారెడ్డి జిల్లా అన్ని రకాల ఫలితాల్లో ముందంజలో నిలిచింది. మొదటి మరియు రెండో సంవత్సరాల్లోనూ ఈ జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా 60.20 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రవ్యాప్తంగా 13వ ర్యాంకును దక్కించుకుంది. రెండో స్థానంలో సిద్దిపేట ఉంది, ఇది 51.50 శాతంతో 29వ ర్యాంకును పొందింది. చివరగా మెదక్ జిల్లా 49.24 శాతంతో 31వ స్థానంలో నిలిచింది.

సెకండ్ ఇయర్ ఫలితాల్లోనూ సంగారెడ్డి జిల్లానే అగ్రస్థానంలో నిలిచి, 69.26 శాతంతో 16వ ర్యాంకును సాధించింది. దీని వెంట మెదక్ జిల్లా 61.52 శాతంతో 30వ ర్యాంకులో ఉండగా, సిద్దిపేట జిల్లా 59.56 శాతంతో 31వ స్థానాన్ని పొందింది. ఈ ఫలితాల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో విద్యా రంగం లో పట్టుదల గల పనితీరు, నిర్వహణ పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో మిగిలిన జిల్లాలు తమ స్థాయిని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్న అవసరం కనిపిస్తోంది.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపేట మేజర్ న్యూస్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి, ఎనికేపల్లి, లక్ష్మీ నగర్, పొడిచన్ పల్లి, శానాయిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్త, నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లప్ప శ్రీకాంత్ అప్ప ఆకుల శ్రీనివాస్ నరేందర్ గౌడ్, జనార్ధన్ రాజశేఖర్, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ విద్యార్థిని మాధవి ని అభినందిస్తున్న మెదక్ డి ఈ ఓ రాధ కృష్ణ



# కంటెయినర్ క్లినిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి





మిగతా 6లో

## క్షేత్రస్థాయి విచారణ వారసత్వ భూమి పట్టా మార్పిడి

### - ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం : తహసిల్దార్ అశోక్




కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ తహసిల్దార్ నూతనంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. సెలవు రోజులను సైతం లెక్కచేయకుండా పనులు చేయడంతో దరఖాస్తుదారులు ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. మంగళవారం మన్ సాన్ పల్లి. గంగారం. గారకుర్తి. గ్రామాలలోని వారసత్వ పట్టా మార్పిడి( పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి గ్రామాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి వారికి పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని రైతులు ప్రజలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు.



# అంగన్వాడి సెంటర్ లో గ్రాడ్యుయేషన్ డే

### - ప్రతిభ పత్రాలు అందజేత - చిన్నారులకు అక్షర అభ్యాసం - సామూహిక శ్రీమంతాలు









కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపులారం అంగన్వాడి సెంటర్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అభివృద్ధి క్షేత్రాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు సూపర్వైజర్ విమల అంగన్వాడి టీచర్ అనసూయ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్. అందజేశారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. వచ్చే సంవత్సరానికి అంగన్వాడి సెంటర్లో నమోదు కానున్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి సెంటర్లో అందిస్తున్న సేవల గురించి పిల్లల తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేశారు

# ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,ఐకెపి సిసి లక్ష్మీ,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి స్రవంతి, అధ్యక్షురాలు రేవతి, వివోఏలు రజిత,శ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,



బోయిని చెంద్రం,నాగరాజు, శ్రీశైలం,లైన్ మెన్ వీరేశం, జగన్,నీలంబాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్,నిజామాబాద్, కామారెడ్డి,జిల్లాలో దళితులపై దాడులు అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంపై మంగళవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, నివాసంలో జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ నుండి సిద్దిపేట వరకు రోడ్డు వెడల్పు లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించడం జరిగిందన్నారు.తెలంగాణలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చాలా మంది గురుకుల పాఠశాలలో తేదీ తెలియక దరఖాస్తు చేసుకోలేదని 2025-26 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ లకు జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ,లకు లేఖ రాసి మరోసారి పరీక్ష నిర్వహించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల సమస్యలు విన్నవించడంతో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని



తెలిపారు. ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సల్లూరి శ్రీనివాస్,ఆందోల్ దళిత నాయకుడు నాగరాజ్, అధ్యక్షులు జనగామ స్వామి,మెదక్ కాంగ్రెస్ యువ నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నార్లపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి స్రవంతి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 పైగా గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్,ఈసీజీ,టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి శరీర సంబందిత వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగిందని. దీర్ఘకాలిక సమస్యలు ఉన్న వారిని మల్లారెడ్డి హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బోయినిచెంద్రం,సుధాకర్, మాజీ ఎంపిటిసి సుదర్శనం, కాసమైన శ్రీశైలం,మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ హైస్కూల్లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"



రామాయపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ లో "ఏక్ భారత్ ఏక్ శ్రేష్ఠ" కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి సంబంధించిన సంస్కృతిబి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భాషా వేషధారణ ఆహారపు అలవాట్ల గురించి సంభాషించారు. విద్యార్థుల వేష ధారణ ఆకట్టుకుంది. వివిధ రాష్ట్రాల చిహ్నాలను చార్టుల రూపంలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. హర్యానా భాషలో విద్యార్థులు సంభాషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మారెడ్డి గారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంలో భాగంగా సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఏడాది పాటుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన లాంగ్వేజ్ టీచర్లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య,నరేష్, చంద్రకాంత్,కుమారస్వామి,
షాదుల్లా పాల్గొన్నారు.

# నిజాంపేటలో కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో 765 డిజి రోడ్డు పనులలో భాగంగా 11 కెవి మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# నమ్మి ఓట్లు వేసి మూడుసార్లు గెలిపిస్తే గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేని ఎమ్మెల్యే కెసిఆర్

**- అధికార దాహం కోసం పాకులాడుతున్న తండ్రి కొడుకులు : కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్.**

గజ్వేల్ మేజర్ న్యూస్ : నమ్మి ఓట్లు వేసి మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అధికార దాహం కోసం తండ్రీకొడుకులు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తీవ్రంగా విమర్శించారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ను నమ్మి గజ్వేల్ ప్రజలు మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఫామ్ హౌస్ నుండి గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని రెండుసార్లు సీఎం హోదాలో ఉండి పట్టణ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయలేదని, రెండు వందల మీటర్ల రింగ్ రోడ్డు పూర్తి చేయలేదని, ఇంద్ర పార్క్, కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేయలేదని, మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క వార్డులోనైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు పూర్తి చేశారా అని కెసిఆర్ ను ప్రశ్నించారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన బంగ్లాలు బూతు బంగ్లాలుగా మారాయని ప్రజలకు అవసరం లేకుండా బస్టాండ్ మహతి ఆడిటోరియం నిర్మించారని ఎడ్యుకేషన్ హబ్ లో అసంపూర్తి నిర్మాణాలు చేపట్టడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. గత ఏడాది కాలం నుండి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయకుండా ఆర్థికంగా నష్టపరుస్తున్నారని అని చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గజ్వేల్ నియోజకవర్గానికి నిధులు తెస్తూ సిసి రోడ్లు ప్రజల మంచినీటి అవసరాల కోసం మంచినీటి బోర్లు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కెసిఆర్ కు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా ఉన్న గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించాలని ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేయాలని నక్క



రాములు గౌడ్ కేసీఆర్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అక్కారం యాదగిరి, అజ్గర్, మన్నె అరుణ్ కుమార్, శ్రావణ్ కుమార్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# స్నేహ జూనియర్ కళాశాల లో రాష్ట్ర జిల్లా స్థాయిలో ర్యాంకులు

రామాయంపేట మేజర్ న్యూస్ 2025 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో స్నేహ జూనియర్ కళాశాల రామాయంపేట విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరియు జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు ఎం.పీ.సీ. ప్రథమ సంవత్సరంలో ఈ. రుత్విశ్రీ తండ్రి స్వామి 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం జరిగింది. బైపిసి రెండవ సంవత్సరంలో అంచల్ సింగ్ తండ్రి రాజేష్ సింగ్ 982/1000 మార్కులు సాధించి రామాయంపేట డివిజన్ లో ప్రథమ ర్యాంకు సాధించడం జరిగింది. సిఇసి విభాగం ప్రథమ సంవత్సరంలో పి.శ్రీహరి తండ్రి నర్సింలు 452/500 మార్కులు సాధించి రామాయంపేట డివిజన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎంపీసీ విభాగం రెండవ సంవత్సరంలో కే.లహరి తండ్రి స్వామి 975 /1000 మార్కులు సాధించి డివిజన్ రెండవ స్థానంలో నిలిచింది సి. ఈ. సి. విభాగం రెండవ సంవత్సరంలో పి.విష్ణు తండ్రి నర్సింలు 915 /1000 మార్కులు సాధించి రామాయంపేట డివిజన్ ప్రథమ ర్యాంక్ సాధించాడు బై.పి.సి. విభాగం మొదటి సంవత్సరంలో ఎస్.శివాని తండ్రి కృష్ణ 426/440 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.

ఇంత గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి స్నేహ కళాశాల కరస్పాండెంట్ లయన్ వలిశెట్టి సత్యనారాయణ మరియు కళాశాల ప్రిన్సిపల్ ఏ.రవి అభినందించడం జరిగింది



# మానవ దృక్పథంతో శివాజీ విగ్రహ నిర్మాణం తొలగింపు

**- ఊర్లోకి వెళ్లే రహదారి ఇబ్బందులే ముఖ్య కారణం**

**-యువకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి**

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో గత కొన్ని రోజులుగా రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో గ్రామ పెద్దలు మరియు అధికారులు ఎంత చెప్పినా వినకుండా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేపట్టారు చత్రపతి యువసేన మరియు గ్రామ సంఘాలు యువకులు మేము కూడా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని భూమి పూజ నిర్వహించారు ఎస్ పి డి ఉదయ్ కుమార్ రెడ్డి డి.ఎస్.పి ప్రసన్నకుమార్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై మహమ్మద్ గౌస్ సూచనల



మేరకు ఊర్లోకి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చత్రపతి శివాజీ



విగ్రహా న్ని తాత్కాలికంగా నిర్మా ణాన్ని తొలగిస్తున్నామని మంగళవారం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వద్దకు వెళ్లి అక్కడినుంచి డిఎస్పి ప్రసన్నకుమార్ ను కలిసి గ్రామంలోని సమస్యలను దృష్టిలో పెట్టుకుని శివాజీ విగ్రహాన్ని తొలగించే ఏర్పాటు చేస్తామని తెలియజేసి యువకులపై ఏవైనా కేసులు నమోదు చేస్తే వాటిని తొలగించాలని తెలియజేశారు అనంతరం కొల్చారం గ్రామ సెక్రెటరీ చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టను నిలిపివేస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు కొల్చారం సెక్రటరీ అంజయ్య శివాజీ చత్రపతి గురించి భూమి పూజ నిర్వహించిన పదంలోని కాషాయపు జెండాను తొలగించి పంచాయతీ ఆఫీస్ కు తీసుకెళ్లడం జరిగింది. డి.ఎస్.పి ప్రసన్న కుమార్ తో మాట్లాడుతున్న కొల్చారం గ్రామ పెద్దలు. చత్రపతి శివాజీ కాషాయ జెండాను తొలగిస్తున్న కొల్చారం గ్రామ పంచాయతీ సిబ్బంది

# రామాలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ పెద్ద శంకరంపేట లోని సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట ఉత్సవాలు మంగళవారం రెండవ రోజు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో వైభవంగా కొనసాగుతున్నాయి.. ఉదయం వేద స్వస్తి గురు వందనం.. మంటప ఆవాహిత దేవత పూజలు.. జపాలు తర్పణాలు.. ధాన్యాదీ వాసం. తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.. బుధవారం సీతారామచంద్ర స్వాములవారి మూర్తి ప్రతిష్ట.. ధ్వజ ప్రతిష్ట.. ప్రాణ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాధవానంద సరస్వతి స్వామి హాజరుకారున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి స్వప్న కనకరాజులు వివరించారు.. అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు..

# మల్లికార్జున్ పల్లిలో బోరు మోటరును ప్రారంభించిన సుధాకర్ రెడ్డి



మునిపల్లి మేజర్ న్యూస్ః మండలంలోని మల్లికార్జున్ పల్లి గ్రామంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా మంజూరు చేసి బోరు మోటరును మంగళవారం నాడు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నీటి సమస్యను లేకుండా చేసేందుకు ప్రతి గ్రామంలో బోరు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడీల విఠల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహేష్ , మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల సీనియర్ నాయకులు రేగోటి నరేష్ , మల్లికార్జున్, శ్రీనివాస్, బస్వరాజ్, కృష్ణ, విష్ణు, డి. ఖలీంపాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసి విరిసిన సిన్న శంకరం పేట సిరిమల్లెలు

**- ప్రతిభా ప్రపంచం వైపు మోడల్ స్కూల్ విద్యార్థులు**

చిన్నశంకరంపేట: మేజర్ న్యూస్ : మంగళవారం వెలువడిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్ష ఫలితాలలో చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో మొదటి సంవత్సరం విద్యార్థులు 73 % శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 85%శాతం ఉత్తీర్ణత పొందారాని ప్రిన్సిపాల్ వాణి తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో స్కూల్ టాపర్ గా నలుగురు విద్యార్థులు నిలిచారు. ఎంపీసీ విద్యార్థి యు. విక్రమ్ 974/1000, బిపిసి జె. కావ్య 941/1000, సి సి సిహెచ్ సుజన 959/1000, ఎం ఈ సి లక్ష్మి ప్రసన్న 787/1000 స్కూల్ టాపర్లు గా నిలిచారు.అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో నలుగురు విద్యార్థులు టాపర్లు గా నిలిచారు. ఎంపీసీ డి నిహారిక 399/470, బిపిసి బి పవాని 400/ 440, సి ఈ సి యు మేఘన 417/ 500, ఎం ఈ సి కె శృతి 421/ 500 తో పాఠశాలలో టాపర్గా నిలిచారు. పాఠశాలల్లో టాపర్ గా నిలిచిన వారికి ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయ సిబ్బంది పలువురు వారిని అభినందించారు.

# ట్రాక్టర్ మారుతి బ్రిజా కార్ ఢీ తృటిలో తప్పిన ప్రమాదం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారం గ్రామానికి చెందిన దోమకొండ రాజు ట్రాక్టర్ AP 23.AH4003 గల ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ లో డీజిల్ పోయించుకోవడానికి పెట్రోల్ బంకు వెళు న్న సమయంలో అతివేగంగా మారుతి బ్రీజా కార్ TS 08GJ0220 నెంబర్ గల కారు వచ్చి వెనక ట్రాక్టర్ ట్రాలీకి గుద్దటంతో కారులోని వ్యక్తులకు సల్ప గాయాలు తగిలాయి కొల్చారం పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తులను 108అంబులెన్స్ లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# భూ వివాదరహిత తెలంగాణ కోసమే భూభారతి చట్టం

## ◆ భూ సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : భూ వివాద రైతు రాష్ట్రం కోసమే . భూభారతి చట్టం తీసుకొచ్చామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం భూముల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేకూరుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రతి భూ సమస్యను సులభంగా పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగపడుతుందని వివరించారు.. గతంలో చిన్న చిన్న భూ విషయాలు సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఇబ్బందులు ఏర్పడే ఉన్నారు.. సామాన్య ప్రజలకు రైతులకు అందుబాటులో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ద్వారా సమస్యలను ఎలా పరిష్కరించాలో సంబంధిత అధికారులకు సూచించారు.. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ లో ఫీల్డ్ వెరిఫికేషన్ లేనందున ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.. సామాన్యునికి ఉపయోగపడే విధంగా న్యాయమైన వారికి పట్టా చేయడం భూభారతి చట్టం ద్వారా సులువుగా చేయవచ్చని వివరించారు.. భూభారతి చట్టం ద్వారా గ్రామాలలో రైతులకు సంబంధించిన భూముల యొక్క వివరాలు గ్రామాలలో ఉన్న పెద్దలను గ్రామసభల ద్వారా అడిగి వివరాలు తెలుసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి భూమి పట్టా చేయడం జరుగుతుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ వివాద రహిత తెలంగాణ మార్చేందుకే భూ భారతి చట్టాన్ని ప్రారంభించింది అన్నారు.. త్వరలోనే గ్రామ పరిపాలన అధికారి నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు.. ప్రజలకు ఆధార్ నంబర్ ఏ విధంగా అయితే ఉందో భూమికి భూధార్ కార్డు ఉండేలా చట్టంలో చేయడం జరిగింది అన్నారు.. లబ్ధిదారునికి ఇచ్చే పాస్ బుక్ లో అతడి యొక్క భూమి మ్యాప్ వివరాలను ఎంట్రీ చేయడం జరుగుతుందన్నారు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా ఉండడానికి భూభారతి చట్టం ఎంతగానో తోడ్పడుతుంది అన్నారు..

భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.. పెద్ద శంకరంపేట్.. భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. గత ప్రభుత్వం దురుద్దేశంతో ధరణి హోటల్ తేవడం వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు.. సొంత భూముల కోసం కోట్ల చుట్టూ తిరగాల్సిన దుస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని విమర్శించారు.. పెద్ద శంకరంపేటలో సైతం ప్రభుత్వ భూములను కొంతమంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పట్టాలు చేసుకున్నారని విమర్శించారు.. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి.. మండల ప్రత్యేక అధికారి ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్.. తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో విఠల్ రెడ్డి.. నాయకులు సురేందర్ రెడ్డి.. నారా గౌడ్ రాజేందర్ గౌడ్. అలుగుల సత్యనారాయణ. దాచ సంగమేశ్వర్ . విగ్రా %శీ% రాజన్ గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. కలాలి పెరుమాల్ గౌడ్ గంగారెడ్డి. ఆకుల శ్రీనివాస్ . ఆయా గ్రామాల కార్యకర్తలు రైతులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# తాత్కాలిక బస్ స్టాప్ ఏర్పాటు

## ఆర్టీసీ డిఎం సురేఖ




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ఏడు-పాయలకు వెళ్లే టీ జంక్షన్ ఆవరణలో ఏడుపాయల వన దుర్గ భవాని దర్శనానికి వచ్చే భక్తుల నిమిత్తము తాత్కాలిక బస్ స్టాప్ ఏర్పాటు చేసిన కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఆర్ ఐ ప్రభాకర్ తో కలిసి మెదక్ ఆర్టీసీ డిఎం సురేఖ రిబ్బన్ కట్ చేసి బస్ స్టాప్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది జూలకంటి సంగమేశ్వర్ పొతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ నర్సింహులు ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్వరలో మున్సిపాలిటీ లో నవోదయ స్కూల్

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం స్థల పరిశీలన..
- ఐదు ఎకరాల్లో మినీ స్టేడియం పనులు
- 993 సర్వే నంబర్ లో విద్యాసంస్థల ఏర్పాటు

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : పటాన్ చెరు నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో నవోదయ విద్యాలయం మరియు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి.. ప్రభుత్వానికి నివేదిస్తున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గోశాల సమీపంలో గల ప్రభుత్వ సర్వే నంబర్ 993 లో విద్యాసంస్థల ఏర్పాటు కోసం స్థానిక అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాన్ని అమీన్ పూర్ లో మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మినీ స్టేడియం పనులను సైతం అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, గోపాల్, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రేగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రక్త పరీక్ష కేంద్రం, మందులు నిల్వ చేయు స్టోర్ రూమ్,ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో ఎండ వేడిమి కారణంగా వడదెబ్బ తగిలి. ఆస్పత్రికి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆశా కార్యకర్తలతో కలెక్టర్ పలు సూచనలు వేస్తూ ఎండ వేడిమికి వడదెబ్బలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రజలు తగినన్ని మంచినీరు తీసుకోవాలని ఎండలకు ఎంతో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని, ముఖ్యంగా ఉపాధి హామీ పథకం పనిచేసే కూలీలు పనిచేసే ప్రాంతంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పని వేళలు ఉదయం 06.00 గంటల నుండి 11 గంటల వరకు ముగించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ పి హెచ్ సి సందర్శించిన డి ఎం అండ్ హెచ్ ఓ: వైద్య సేవలపై ఆరా



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పి హెచ్ సి హాస్పిటల్ ను డి ఎం అండ్ హెచ్ ఓ గాయత్రి మంగళవారం సందర్శించారు. అనంతరం ఆరోగ్య మహిళా క్యాంప్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని రోగ నిర్ధారణ పరీక్షలు. నిర్వహించి తగిన మందులు అందజేయాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రికార్డు. రోగులకు సంబంధించిన. మందుల పంపి ణీ రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆరోగ్యం పై తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది. పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

- నిజమైన భూ యజమానికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025
- దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రేగోడు మేజర్ న్యూస్:భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల కేంద్రమైన రేగోడు లోని రైతు వేదిక వద్ద మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 2025, అవగాహన సదస్సు మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సందేశం, సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటల ద్వారా రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు, గతంలో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు సమయం కేటాయించడం జరుగుతుందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, సేవలు, అందించడం జరుగుతుందని, హక్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొక్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు రాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ దత్త రెడ్డి,ఏఓ జావిద్ ఎంపీడీవో సీతారావమ్మ, డాక్టర్ వికాస్ ,ఆర్ఐ ఫెరోజ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ జెడ్పిటిసిలు





యాదగిరి, రాజేందర్ పాటిల్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గొల్ల నర్సింలు, గాండ్ల నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మణ్, భద్ర రెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, డీలర్లు మాణిక్యం సంతోష్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రేగోడు మేజర్ న్యూస్: క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం మండల కేంద్రమైన రేగోడు లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలు, ల్యాబ్, పలు రికార్డులు పరిశీలించారు, అనంతరం వడదెబ్బతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారితో మాట్లాడారు. వైద్యులు డాక్టర్ శ్వేత, డాక్టర్ వికాస్ లకు మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఆశా వర్కర్లకు వడదెబ్బ గురించి తగు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఎండలో బయటకు వెళ్లకూడదని వెళ్లేటప్పుడు వెంబడి తాగునీరు ఉంచుకోవాలని, వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆసుపత్రికి వచ్చి వైద్యులు సూచించిన చికిత్స చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మురిసి మెరిసిన-మోడల్ మాధవి

**రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన చిన్న శంకరంపేట మోడల్ స్కూల్ విద్యార్థి అభినందించిన మెదక్ డీ ఈ ఓ రాధాకృష్ణ**

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : మంగళ వారం మెదక్లో నిర్వహించిన రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మ్యాథ్స్ మరియు సైన్స్ జిల్లాస్థాయి పోటీలలో మాడల్ పాఠశాలకు చెందిన మాధవి ఎంపికైంది అని పాఠశాల ప్రిన్సిపల్ వాణి కుమారి తెలిపారు జిల్లాస్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకున్న మాధవిని మెదక్ డీఈ ఓ రాధాకృష్ణ తో పాటు పాఠశాల ప్రిన్సిపల్ వాణికుమారి ఉపాధ్యాయులు మండలం లోని వివిధ ప్రముఖులు. అభినందించారు.

# సోషల్ మీడియా, ఏఐ పై అప్రమత్తంగా ఉండాలి

- త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు
- అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్ : మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. లిఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారంలి

ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

లిటీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదులి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని,




జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన



కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, పైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి, డి.జి.శ్రీనివాస శర్మ రవీందర్, సురేందర్ తో పాటు ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

### తీర్మానాలు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది.

సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది.

టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

# కంటెయినర్ క్లినిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల కేంద్రంలో మంగళవారం ఇండియన్ ఆయిల్ ద్వారా ఒక సిఎస్ఆర్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కంటెయినర్ క్లినిక్ ను ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ కంటెయినర్ క్లినిక్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు సిడిసి చైర్మన్ షాదుల్ సాబ్ మాజీ ఎంపీపీ దామ నాగన్న సీనియర్ నాయకులు వినోద్



పాటిల్ రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాలే రాజు మాజీ సర్పంచ్లు దిగంబర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి సర్దార్ అధికారులు ప్రజాప్రతినిధులు మరియు మండల మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకు సాధించిన ఉజ్వల విద్యార్థినీ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో సదాశివపేట ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రబేగం జూనియర్ ఇంటర్ సిఈసి లో 500 మార్కులకు గాను 489 సాధించి స్టేట్ 5వ ర్యాంకు మరియు టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించారు. సీనియర్ ఇంటర్ బీపీసీ లో నేహా ఫిర్దోస్ 985 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకు ఎంపీసీ లో మొమీనా బేగం 950 మార్కులతో టౌన్ ఫస్ట్ సిఈసి లో అక్షిత 939 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో టపాకులు పేల్చి స్వీట్స్ పంచడం జరిగింది. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో బొకేలతో కళాశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని మూడు గ్రూపుల్లోను కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం కళాశాలకే




గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, లెక్చరర్లు నరేష్, సంగమేశ్వర్ రెడ్డి, రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల దేవుడు తూర్పు జగ్గారెడ్డి

**– క్యాన్సర్ బాధితురాలికి..రూ.10లక్షల నగదు సాయం అందించిన జగ్గారెడ్డి!**
**– 3 నెలల బాబు చికిత్స నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సాయం**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణానికి చెందిన ఆమని అనే మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించిన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి. తన చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 7లక్షల అప్పులు చేశానన్న బాధితురాలు ఆమనీ, భర్త చనిపోయాడని, ఇద్దరు ఆడపిల్లలతో దయనీయ జీవితం గడుపుతున్నానని జగ్గారెడ్డి ముందు విలపించిన ఆమని. ఈ నరకం భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని, పిల్లల కోసం బతుకుతున్నానని చెప్పడం జరిగింది. తక్షణమే స్పందించి రూ. 10లక్షలు అందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించాలని తీసుకున్న నిర్ణయం మంచిదని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అన్నారు. 3 నెలల బాబు కు శస్త్రచికిత్స కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన తూర్పు జగ్గారెడ్డి. తనకు సాయం చేసి, వీడియోలు, ఫోటోలు తీయించుకునే అలవాటు తనకు లేదన్నారు. కానీ ఈ సమస్య పది మంది దృష్టికి రావాలని మీడియా దృష్టి కి తీసుకు వచ్చానన్నారు. పేదలకు ఇలాంటి రోగాలు వస్తే.. కనీసం చికిత్స చేయించుకోవడానికి.. పైసలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ఇలాంటి నిరుపేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచేందుకు దాతలందరూ ముందుకు రావాలి అని ఆయన కోరారు. క్యాన్సర్ బాధితులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు, ట్రీట్ మెంట్ కోసం నిరుపేద క్యాన్సర్ బాధితులు పడుతున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానాని ఈ సందర్భంగా అన్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాయల్ విద్యార్థుల అద్భుత విజయం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాయల్ విద్యార్థుల అద్భుత విజయం సాదించింది. ఈ రోజు విడుదలైయిన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల, సంగారెడ్డి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభకనభరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. జూనియర్ M.P.C. 470 మార్కులకు గాను 467 మార్కులు సాదించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని కళాశాలల ఘనంగా 'అభినందన సభ నిర్వహించబడింది:



విజేత విద్యార్థులు, వారి తల్లి దండ్రు, ఉపాధ్యాయు మరియు కాలేజి సిబ్బంది ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో గత్వభావం. . ఉ




త్సాహం స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ " విద్యార్థుల కృషి, టీచర్ల అంకితభావం, తల్లిదండ్రుల మద్దతు – ఈ మూడు సూత్రాలు కలిసి ఈ విజయం సాధ్యమయ్యాయి. రాయల్ కళాశాల ప్రతిభలో పాటు ఐలువలకూ ప్రాధాన్యత ఇచ్చే వేదికగా నిరూపితమవుతోంది అని, రాయల్ జూనియర్ కళాశాల.. ఉత్తమ విద్యకు ప్రతీక, ఉత్తమ భవిష్యత్తుకు దారి అని పేర్కొన్నారు. జూనియర్ సి ఇ సి విభాగంలో ఇక్ర ఫాతిమా –461/500, తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాయల్ విద్యార్థుల అద్భుత విజయం.

## గిర్మాపూర్ శివారులో
# అనుమతి గుంటలైతే వ్యాపారం ఎకరాలో

**- అనుమతులు లేవని తెలిసిన పట్టించుకోని ఎంపీ ఓ.**
**- ఎం.పీ.ఓ నిర్లక్ష్యం వల్ల పలు గ్రామాలలో అక్రమ వెంచర్లు, నిర్మాణాలు.**
**- నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు.**





కొండాపూర్ మేజర్ న్యూస్ గత సంవత్సరం నుండి కొండాపూర్ మండల వెంచర్లు అక్రమ నిర్మాణాలు వివిధ వార్తా పత్రికలలో గోపులారం, , శివన్న గూడెం,గంగారం, మాందాపూర్,మునిదేవుని పల్లి గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పంచాయతి అధికారులు అక్రమ నిర్మాణాలకు అడ్డువేయాల్సింది పోయి అక్రమ నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తున్న వారికి ప్రోత్సహించి నోటీసుల పంపాము అని నామమాత్రంగా వివరాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కొండాపూర్ మండల పంచాయతీ అధికారి.

వివరాల్లోకెళ్తే కొండాపూర్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామ శివారులో గల ప్రధాన జాతీయ రహదారి 65 పక్కనే ఉన్న న్యూ కింగ్స్ ఉడిపి దాబాకు అరేకరంలోపు అనుమతులు ఉన్నాయి.అనుమతులకు మించి వ్యాపారం చేస్తున్న యజమాని పై సంబంధిత గిర్మాపూర్ పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకుండా అనుమతులు లేవని తెలిసినా నిమ్మకు నీరు ఎత్తినట్లు నోటీసులు ఇచ్చాం అనే పేరుతో నోటి మాట చెపుతూ వివరాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ అనుమతులు లేకుండా నిర్మాణాల కారణం మండల పంచాయతీ అధికారి అండదండలతో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా వ్యాపారం తో పాటు వెంచర్లు, కొనసాగుతున్న నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులపై, మండల పంచాయతీ అధికారులపై జిల్లాస్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

**మండల పంచాయతీ అధికారి వివరణ.**

అనుమతులు ఉన్నాయో లేవో నాకు తెలియదు సగం ఉన్నాయని తెలుసు మిగతా సాగరం కొరకు విచారణ చేస్తున్నాం. సంవత్సరం కింద అనుమతులు ఉన్నాయో లేవో నాకు తెలియదు. జమాన లో పాత సెక్రెటరీ అనుమతి ఎంత ఇచ్చిందో నాకు తెలియదు. ఇద్దరి పంచాయతీ కార్యదర్శులు విచారణ చేసి డిపిఓ కు రిపోర్టు రాసి పంపాను.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

గిర్మాపూర్ శివారులో గల కింగ్స్ దాబాకు ఎలాంటి అనుమతులు లేవు. మంగళవారం సాయంత్రం వరకు దాబా యజమాన్యం దగ్గర ఉన్న ఉన్న అనుమతి పత్రాలు తీసుకొని రమ్మని చెప్పాము. ఇదివరకే రెండు నోటీసులు జారీ చేసాం.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక త్వరిత గతిన పూర్తి చేయాలి

## : రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.



భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా " ఇందిరమ్మ ఇండ్లు " పథకం ప్రారంబించిందనీ ఈ పథకం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు సంగారెడ్డి జిల్లాలో (27) మండలాలలో (1275) ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. వాటిలో ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందనీ తెలిపారు.(1275) ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వాటిలో ఇప్పటి వరకు (367) పై చిలుకు ఇండ్లు మొదలు పెట్టుకున్నారు మరియు అట్టి వాటిలో (102) ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్చేసినారు, అందులో నుండి (45) మంది లబ్దిదారులకు రూ.1.00 లక్ష చొప్పున లబ్దిదారుల వారి వారి ఖాతాలలోకి తేది:17.04.2025 రోజున జమ చేయడం జరిగినది. కావున ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన మిగతా లబ్ధిదారులు అందరు సత్వరమే వారి ఇంటికి ముగ్గు పోసుకొని ఇంటి పని మొదలు పెట్టుకొని త్వరగా ఇల్లు నిర్మాణాలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అదనపు.కలెక్టర్ మాధురి, పిడి హౌసింగ్ చలపతిరావు,ఆర్డీవోలు అశోక చక్రవర్తి, పాండు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల విద్యాధికారి అంజయ్య పదవీ విరమణ అభినందన సభ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల విద్యాధికారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వి.అంజయ్య మంగళవారం నాడు పదవీ విరమణ చేయడం జరిగింది,ఈ సందర్భంగా పదవీ విరమణ అభినందన సభ ను ఏర్పాటు చేసి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు,జిల్లా లోని పలు మండలాల విద్యాధికారులు, నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని మండల విద్యాధికారి వి.అంజయ్య-వరలక్ష్మి దంపతులను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ కూడా పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని మా దృష్టికి తీసుకువచ్చి,వాటిని సాధించే వరకు ఉరుకునేవాడు కాదని,ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసమే



పరితపించే వాడని తెలిపారు, పలువురు నాయకులు మాట్లాడుతూ వి.అంజయ్య చిన్న పెద్ద అని తేడాలేకుండా అందరిని నవ్వుతూ పలకరిస్తూ కలుపుగోలుగా ఉంటాడని తెలిపారు, పలువురు ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంజయ్య ఏ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన అక్కడి వాతావరణాన్ని అర్థం చేసుకుని పిల్లల భవిష్యత్తు కొరకే పాటుపడేవాడని గతంలో కూడా వెనుకబడిన ప్రాంతం అయిన కంగ్టి లో చాలా కాలం ఉపాధ్యాయునిగా,ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు బాగా చదువుతున్నారా లేదా ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారా అని స్వయంగా పరిశీలించి నూటికి నూరు శాతం అందరూ విద్యార్థులు ఉతీర్ణత సాధించే విధంగా తన వంతు కృషి చేసేవాడని కొనియాడారు.



పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తన మాట ఒక్కొక్కసారి కొంచెం కటువుగా ఉన్న మనసు మాత్రం వెన్నల ఉంటుందని తెలుపుతూ

తన జీవితంలో చాలా సమయం విద్యాకై,విద్యార్థుల భవిష్యత్తుకై కేటాయించి,తన కుటుంబానికి తక్కువ సమయం కేటాయించేవాడని,వారి కుటుంబ సభ్యులు కూడా అర్థం చేసుకుని తనకు ఎంతో సపోర్ట్ చేసేవారని ఇప్పటికైనా కుటుంబంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు మండల విద్యాధికారి వి.అంజయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు, ఈ సందర్భంగా విద్యాధికారి వి.అంజయ్య మాట్లాడుతూ తన పదవీ విరమణ అభినందన సభ కు విచ్చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,అలాగే పదవీ విరమణ అభినందన సభ విజయవంతం కావడానికి కృషి చేసిన పలువురిని పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ నాయకులు వై.అశోక్ కుమార్, టి పి టి ఎఫ్ పూర్వ అధ్యక్షులు సి.హెచ్ రాములు, ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు పి.భాస్కర్, పి.నాగేశ్వర్ రావు, జీవన్ రావు,రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్.జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, రాయికోడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్, నాగరాజు, జిల్లా నాయకులు బి.నర్సింలు, ఎల్.పుండరికం, జి.శ్రీనివాస్ రావు, జి.రవీందర్, జి.చంద్రశేఖర్, వీరయ్య, నగేష్, జిన్రాజ్, పిఆర్టియూ నాయకులు,జిల్లాలోని ఆయా మండలాల విద్యాధికారులు,మాజీ జడ్పీటీసీమల్లికార్జున్ పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్,మండల నాయకులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు,పత్రిక రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిన్నశంకరంపేట లో భూ భారతి పై అవగాహన సదస్సు

## : తహసీల్దార్ మన్నన్

చిన్న శంకరంపేట :మేజర్ న్యూస్ : ఈనెల 23 బుధవారం నాడు (నేడు)మధ్యాహ్నం మూడు గంటలకు చిన్న శంకరంపేట లోని రైతు వేదికలో భూ భారతి పై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మన్నన్ మంగళవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు ఈ సదస్సుకు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు మండలంలోని వివిధ గ్రామాల రైతులు విధిగా హాజరు కావాలన్నారు.

# బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

## : చందాపూర్ హెచ్ఎం పరమేశ్వర్ రెడ్డి



చిన్నశంకరంపేట మేజర్ న్యూస్ : బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని చందాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి సూచించారు మంగళవారం మండల పరిధిలోని చందాపూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి తమ బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వచ్చే సౌకర్యాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు అందించడంతోపాటు నిష్ణాతులైన సుశిక్షితులైన. ఉపాధ్యాయుల తో బోధన విధానం తొ పాటు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం కూడా ఉంటుందని ఆయన తెలిపారు.

## కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మందపురం అనన్యను సన్మానించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన మందపురం అనన్య కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో పదో తరగతి చదువుతుంది.

గత సంవత్సరం డిసెంబర్ 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. అందుకుగాను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అనన్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని కలెక్టర్ సూచించారు.




## బి ఆర్ ఎస్ రజితోత్సవ సభకు భారీగా తరలి రావాలని పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు



రామచంద్రపురం మేజర్ న్యూస్ :ఈ నెల 27వ తేదీన జరగానున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు దండులా కదిలిరావాలని పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు.పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలం పరిధిలోని రామచంద్రపురం,భారతి నగర్ డివిజన్లు మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సన్నాహక సమావేశానికి హాజరై బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కనివిని ఎరుగని రీతిలో రజతోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఈ సభ లో కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమ కార్యాచరణ,దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అడ్డ అని,వరుసగా మూడు సార్లు బి.ఆర్.ఎస్ పార్టీ ని గెలిపించిన ఘనత ఇక్కడ ఉన్న కార్యకర్తలది అని అన్నారు.కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అన్నారు .ఈ కార్యక్రమం లో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి,తెల్లాపూర్ మాజీ సర్పంచ్



సోమిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్,గోవర్దన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,మాజీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా ఎన్నో ఏండ్ల భూ సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల కేంద్ర పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు -2025 మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భూభారతి ద్వారా ఎన్నో ఏండ్ల




భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీసుకున్న ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాది మంది విజ్ఞప్తుల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు గత ప్రభుత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి సంబంధించిన భూములు మరియు అక్రమంగా రైతుల వద్ద నుండి ఎంతోమంది రైతుల భూములను వారిని బెదిరించి అట్టి భూములను బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేయడం జరిగింది అలాంటి సమస్యలను పరీక్షించి రైతులకు వారి భూమి వారికి తిరిగి వచ్చేలా ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి భూ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కారం చేసుకోవడానికి ఈ



భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు అలాగే కల్హేర్ మండలంలో కూడా ఎన్నో భూ సమస్యలు ఉన్నాయని వాటిని ఈ భూబారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు ఎలాంటి భూ సమస్యలు ఉన్న అధికారులకు చెప్పి అట్టి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అలాగే అధికారులు కూడా ఎవరైనా రైతులు కానీ ప్రజలు కానీ భూ సమస్యలపై అధికారుల దగ్గరకు వస్తే వారు వెంటనే



స్పందించి అట్టి సమస్యను తొందరగా పరిష్కారం అయ్యే విధంగా చేయాలని ఎమ్మెల్యేగా అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారూ

## నేడు మునిపల్లిలో భూ భారతి అవగాహన సదస్సు పాల్గొననున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి



మునిపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మునిపల్లి రైతు వేదికలో భూ భారతి కార్యక్రమానికి సంబంధించి అవగాహన సదస్సు బుధవారం నాడు ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఏవో అనిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పాల్గొని భూ భారతి చట్టంకు సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలను సోమవారం ఓ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలతో, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కృషివల్లే నన్ను ఈ స్థాయికి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రజలు తనపై చూపిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, ఆకుల శివ, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు సురవరం మాధవరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బొల్లారం ఆదర్శ కళాశాల విద్యార్థులు టాపర్లకు ప్రిన్సిపల్ శ్రీదేవి అభినందన

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మంగళవారం తెలిపారు.ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని కే.వైష్ణవి 465/470, విగ్నేష్ 461/470, ఏ.రాధిక 455/470, బైపిసి విభాగంలో ఆయేషా మహమ్మదీ 437/440 సీఈసీ విభాగంలో కాజల్ కుమారి 481/500, ఎంఈసిలో అజిత్ కుమార్ 396/500 ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సమీర్ ప్రసాద్ 978/1000 ప్రియా సింగ్ 977/1000 ఎండి రుక్సర్ 976/1000 బైపీసీ విభాగంలో సిహెచ్. భవిత 976/1000 సిసి విభాగంలో సభా బేగం 944/1000 ఏమిసి విభాగంలో కే.ప్రసన్న 957/1000 ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.